# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 58 | వరంగల్ | బుధవారం, 12 నవంబర్ 2025 | పేజీలు : 03



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




## జూబ్లీహిల్స్‌లో పోలింగ్ 48.47%

- ప్రశాంతంగా ముగిసిన ఉప ఎన్నిక
- 14న ఓట్ల లెక్కింపు

2



# ఇక సెలవు

## ముగిసిన రచయిత అందెశ్రీ అంత్యక్రియలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లోని ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ముగిశాయి. అంతియ యాత్రలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీహెచ్, అందెశ్రీ అభిమానులు, సాహితీ ప్రియులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అంతకు ముందు అందెశ్రీ పార్థివ దేహానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించి ఆయన పాడెను మోశారు. ఈ సందర్భంగా రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఆయన ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఓదార్చారు. రెండు నిమిషాలు పాటు అందరూ మౌనం పాటించగా.. పోలీసులు గాల్లోకి మూడు రౌండ్ల పాటు గౌరవ సూచికంగా కాల్పులు జరిపారు.అనంతరం అందెశ్రీ పార్థివ దేహాన్ని సమాధి చేశారు. కాగా, ఉదయం సీనియర్ నేత కేశవరావుతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు సీనియర్ నేత వీహెచ్‌లు అందెశ్రీ పార్థివ దేహానికి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.








# జూబ్లీహిల్స్‌లో 48.47 శాతం పోలింగ్

- కాంగ్రెస్ బారాస నేతల పరస్పర ఆరోపణలు
- ఈనెల 14న ఓట్ల లెక్కింపు ఫలితాలు
- సర్వేలన్నీ అధికార పార్టీ వైపే..!





**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ స్వల్ప ఉద్రిక్తతల నడుమ ప్రశాంతంగా మంగళవారం ముగిసింది. ఈసారి పోలింగ్ శాతం 48.47 గా నమోదయిందని రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. చివరి నిమిషంలో అధికార విపక్ష పార్టీల నాయకులు ఓటర్లకు పోటాపోటీగా నగదు, వస్తువులను పంపిణీ చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్‌తో పర్యవేక్షించారు. పటిష్ట బందోబస్తు, 144 సెక్షన్ తో పోలింగ్ కొనసాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మందకోడిగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సినీ, రాజకీయ ప్రముఖులు ఓటును వినియోగించుకున్నారు. ఈసారి సర్వేలన్నీ అధికార పార్టీకే విజయం దక్కేలా ఫలితాలు వెల్లడించాయి. 14న ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను అధికారులు వెల్లడించనున్నారు.











# ఆరోగ్య సూత్రాలను పాటించాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** మహాత్మా జ్యోతిబా పూలే రఘునాథ్ పల్లి బాలికల పాఠశాల కరుణపురం JMJ ప్రాంగణం లో ప్రారంభం అయినా ఏరెస్ట్ వైల్ స్పోర్ట్స్ మీట్ 2025 26 ప్రారంభ సభకి ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నదని, అమ్మాయిలు బాగా తిని.. మంచిగా చదవలన్నారు. గత పదవ తరగతి పరీక్షలలో అమ్మాయిలే ఎక్కువ మార్క్ లు సాధించారన్నారు. స్పోర్ట్స్ మీట్ కి 18 పాఠశాలల, కళాశాలల నుండి 800 మంది విద్యార్థులు 3 రోజుల పాటు వివిధ ఆటల లో పాల్గొననున్నారు.



# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరం



**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** బొమ్మకల్లు గ్రామం నెహ్రూ తండాలో జరుగుతున్న గాలికుంటు టీకాల శిబిరాన్ని మంగళవారం జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సందర్శించినారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పశువులకు అన్నిటికీ టీకాలు వేయాలని సూచిస్తూ, అదేవిధంగా రైతులు ప్రతి ఒక్కరు కూడా టీకాలు వేయించుకొని ఉత్తమ పశువులకు గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలన్నారు. వ్యాధి సోకడం వల్ల వచ్చే ఇబ్బందులను రైతులకు వివరించారు. డాక్టర్ బి. రాజశేఖర్ పశువైద్యాధికారి, సంధ్య, జాటోతు నెహ్రూ నాయక్, దేవ , బానోతు బోజ్య , సోమని, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మేడారానికి మంత్రుల రాక

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరు లక్ష్మణ్, కొండా సురేఖ బుధవారం మేడారం రానున్నారు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకుంటారు. మహాజాతర ఏర్పాట్లలో భాగంగా జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12గం.కు అధికారులతో సమీక్ష జరుపుతారు. 2గం.కు హెలికాప్టర్లో తిరుగు ప్రయాణమవుతారు. మంత్రులు పర్యటనకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

పాలకుర్తి వాణి

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 12 నవంబర్ 2025





# క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



పాలకుర్తి వాణి, జనగామ: మహాత్మా జ్యోతిబా పూలే స్టేషన్ ఘన్పూర్, కరుణాపురం బాలుర కళాశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, ఆటలు, క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించి వారి లక్ష్యాలను చేరువడంలో మానసిక స్థితిని మెరుగుపరుస్తాయని తెలిపారు. విద్యార్థులందరూ ప్రస్తుత సమాజంలో ఏఐ సాంకేతికత ఉపయోగం పెరుగుతున్నందున అందరూ ఆ దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుల జీవిత సత్యాలను వీక్షించి వారి నుంచి ప్రేరణ పొందేలా చూడాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కి సూచించారు. మూడు రోజులు జరగనున్నా ఈ ఆటల పోటీలలో ప్రతి పాఠశాల కళాశాల నుంచి 35 మంది పాల్గొననున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల మహాత్మ జ్యోతిబా పూలే ప్రాంతీయ సమన్వయకర్త రాజ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, ప్రిన్సిపాల్ పిఈటిస్ పాల్గొన్నారు.

## 13న రిటైర్డు ఉద్యోగుల ధర్నా

**పాలకుర్తి వాణి, హన్మకొండ :** తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ బకాయిల సాధన సమితీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యములో ఈ నెల 13 న హన్మకొండ ఏకశిలా జయశంకర్ పార్క్ వద్ద జరిగే మహ ధర్నా ను జయప్రదం చేయాలని ఈ రోజు అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి దేవదాసు అధ్యక్షతన హనుమకొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో సమావేశంలో శ్రీదర్ల ధర్మేంద్ర పిలవు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ బకాయిల సాధన సమితీ వివిధ జిల్లాలలో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని పోరాటాలు చేస్తున్నదని అన్నారు. అందులో భాగంగా ఈనెల 13 వ తేదీన వరంగల్ జిల్లా లో జరిగే ధర్నా లో అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు .ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగుల బెనిఫిట్స్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి దేవదాసు మాట్లాడుతూ మార్చి 2024 నుండి రిటైర్డ్ అయిన రిటైర్మెంట్ బకాయిలు రానందున ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ మానసిక క్షోభకు గురి అవుతున్నారని, దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది మనోవేదనతో మరణించారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం మాతోపాటు గత 20 రోజులుగా శక్తివంచన లేకుండా పనిచేసిన నియోజకవర్గం లోని మండలాల నేతలు, యువజన నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి. మీ అంకితభావమే పార్టీ విజయానికి మూలమని, అందరి సమష్టి శ్రమ పార్టీ భవిష్యత్తుకు మరింత బలం చేకూరుస్తుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ కు ప్రతి ఎన్నికల్లో ఇక తిరుగు ఉండదని వారు తెలిపారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వెండి శక్తి ఆయుధం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** శ్రీ సోమేశ్వర లక్ష్మి స్వామి ఆలయానికి మిశ్రమ వెండితో తయారు చేసిన శక్తి ఆయుధాన్ని ఓ భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ కు చెందిన భక్తుడు గంగిశెట్టి రాజ్ కుమార్, కళారాణి దంపతుల కుమారుడు గణేష్ కు ఉద్యోగం రావడంతో మొదటి నెల వేతనంతో ఆలయంలోని స్వామికి రూ. 70,000 విలువైన సుమారు 458 గ్రాముల మిశ్రమ వెండి తో తయారు చేయించి శక్తి ఆయుధం ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్‌ను అప్పగించిన ఎస్సై సృజన్



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన మునగాల ఉమా ప్రకాష్ సెల్ ఫోన్ గత ఉగాది పండుగ రోజున దొంగిలించబడగా, స్థానిక దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన చేసాడు. ఆ సెల్ ఫోన్ కోదాడలో ఉన్నట్టు పోలీసులు నిర్ధారించి అక్కడి నుండి తీసుకురాగా మంగళవారం ఎస్సై ఊర సృజన్ కుమార్ సెల్ ఫోన్ ను ఉమా ప్రకాష్ కు అప్పగించారు. వారితో పాటు సిబ్బంది యాకుబ్ ఉన్నాడు.

## అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



**పాలకుర్తి వాణి, జనగామ :** భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మైనార్టీ సంక్షేమ దినోత్సవం దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ పి. అనిల్ బాబు అధ్యక్షుడు వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అబుల్ కలాం సూచించిన సమ్మిళిత విద్య సమాజంలో అందరికీ అందలని ఆయన ఆకాంక్షించారు. మైనార్టీలు తమ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవడం కోసం విద్యా ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. అక్షరాస్యత శాతం పెరిగినప్పుడే సమాజంలో అసమానతలు తగ్గుతాయని ఆ దిశగా ప్రతి ఒక్కరు అబుల్ కలాం ఆదర్శంగా తీసుకొని ఆయన సూచించిన మార్గంలో ప్రయాణించాలని కోరారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ కుమార్ బి. విక్రమ్ కుమార్ కళాశాల అధ్యాపకులు, మైనారిటీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341